నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023 | KARIMNAGAR | పేజీలు / PAGES : 16

## కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణ అంధకారమే



- కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని కాపాడుకుందాం
- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష
- బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- గంగాధర మండలంలో ఎన్నికల ప్రచారం

.. 16లో

గంగాధర : కోట్ల నర్సింహులపల్లిలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మానకొండూర్ రూరల్ : గడ్డం నాగరాజును ఆత్మీయ అలింగనం చేసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

## గులాబీ గూటికి గడ్డం నాగరాజు

- త్వరలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ప్రకటన
- స్వాగతం పలికిన ఎమ్మెల్యే రసమయి, జీవీఆర్

.. 16లో

## జనంలోకి 'బలగం'

### ప్రచారంలో కుటుంబసమేతంగా

- నియోజకవర్గాల్లో 'నలు'వైపులా ముమ్మర ప్రచారం
- ఓటర్లతో మమేకమవుతున్న అభ్యర్థులు
- వారికి మద్దతుగా సతీమణులు, తనయులు, కోడళ్లు
- పల్లె, పట్టణ ప్రజానీకంతో మమేకం
- గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టో చూపుతూ ఓట్ల అభ్యర్థన

..మధ్యపేజీలో

కొత్తపల్లి: మల్కాపూర్‌లో మంత్రి గంగుల సతీమణి రజిత ప్రచారం



కరీంనగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల అన్న కొడుకు ప్రదీప్ ప్రచారం





గంగాధరలో ప్రచారం చేస్తున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె సతీమణి దీవెన



సైదాపూర్‌లో హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ర్యాలీ తీస్తున్న తనయుడు ఇంద్రనీల్

అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం కోసం కుటుంబ పరివారం జనంలోకి వెళ్తున్నది. ఉమ్మడి గడ్డపై మళ్లీ గులాబీ జెండాను ఎగురవేసేందుకు సమాయాత్తమైంది. ఏదేమైనా మరోసారి సత్తాచాటేందుకు ఎన్నికల సమరాంగణంలోకి దూకింది. ఇప్పటికే అభ్యర్థులు హోరెత్తిస్తుండగా, వారికి మద్దతుగా సతీమణులు, తనయులు, కోడళ్లు రంగంలోకి దిగారు. నియోజకవర్గంలో తలో దిక్కున వెళ్తూ.. ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. 'గుర్తుల గుర్తుంచుకో.. కారును గుర్తుంచుకో' అంటూ గడపగడపనూ తడుతున్నారు. మహిళలకు బొట్టుపెడుతూ, వృద్ధులను ఆత్మీయంగా పలుకరిస్తూ, యువతకు దిశానిర్దేశం చేస్తూ జనంతో మమేకమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు చేపట్టబోయే వివరిస్తూ గెలుపువైపు సమరోత్సాహంతో దూసుకెళ్తున్నారు.

- కరీంనగర్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ)

## కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ క్షేమం

కరీంనగర్: ఆర్టీసీ సమ్మేళనంలో నినదిస్తున్న ఉద్యోగులు, మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల



- దొంగలంతా హైదరాబాద్‌కు చేరారు • వారి చేతుల్లోకి పోకుండా చూసుకోవాలి • తస్మాత్ జాగ్రత్తగా ఉండాలి
- ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరవలేనిది
- మంత్రి గంగుల కమలాకర్ • ఆర్టీసీ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం • నగరంలో పలు కార్యక్రమాలకు హాజరు

.. 10లో

పోరాడి తెచ్చుకున్న తెలంగాణ పచ్చగా, క్షేమంగా ఉండాలంటే కేసీఆర్ చేతుల్లోనే ఉండాలని, అప్పుడే అభివృద్ధి కొనసాగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. దొంగలంతా ఇప్పుడు హైదరాబాద్ చేరుకున్నారని, రాష్ట్రం వారి చేతుల్లోకి పోకుండా చూసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం చొప్పదండి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం, వాల్మీకి జయంతి వేడుకలకు హాజరయ్యారు. అనంతరం మానేరు నదిపై చేపట్టిన కేబుల్ బ్రిడ్జిని పరిశీలించారు. తర్వాత తిరుమల్‌నగర్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం, అనంతరం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆర్టీసీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు.

- కార్పొరేషన్, అక్టోబర్ 28

## పారదర్శకంగా పనిచేయాలి

- సీసీ కెమెరాల ద్వారా తనిఖీలను పర్యవేక్షించాలి
- నామినేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టిపెట్టాలి
- సీ విజిల్, సువిధ యాప్‌లపై అవగాహన కల్పించాలి
- పోలింగ్ శాతం పెంపునకు చర్యలు తీసుకోవాలి
- చెక్‌పోస్టుల వద్ద పక్కాగా తనిఖీలు చేపట్టాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
- కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ఆర్వోలు, పోలీసు అధికారులతో సమావేశం

..వివరాలు 2లో



కరీంనగర్: మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వికాస్‌రాజ్

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్

• సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు • ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు • ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో అంశాల వారీగా సమీక్ష

.. 2లో